కోడిపందేలు, జూదంతో జీవితాన్ని నాశనం చేసుకోవద్దు: మంత్రి తుమ్మల

వివేకానంద ఎక్స్‌లెన్స్ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి తుమ్మల

సత్తుపల్లిటౌన్, జనవరి 11: కోడిపందాలు, పేకాట, మట్కా జూదంతో జీవితాన్ని నాశనం చేసుకోవద్దని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. శనివారం పట్టణంలోని వివేకానంద ఎక్స్‌లెన్స్ భవనం, రామగోవిందాపురం పంచాయతీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసి మంత్రి తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ జలగం వెంగళరావు జడ్పీ చైర్మన్ నుంచి సీఎం, కేంద్రమంత్రి వరకు బెంచ్‌మార్క్ ఏర్పాటు చేశారని, వివేకానంద ప్రవచనాలు మనస్సులో పెట్టుకొని మెళగాలన్నారు. మంచినీళ్లు రావడం లేదని రామగోవిందాపురం మహిళలు మంత్రి దృష్టికి తీసుకురావడంతో సంక్రాంతి పండుగ నాటికి మంచినీటిని అందించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, డీసీవో గంగాధర్, డీపీవో ఆశాలత, డీఎల్‌పీవో రాంబాబు, డిప్యూటీ సీఈవో నాగపద్మజ, ఆర్డీవో రాజేంద్రగౌడ్, ఎంపీడీవో నాగేశ్వరరావు, డాక్టర్ మట్టా దయానంద్, చల్లగుళ్ల నర్సింహారావు, చీకటి శ్రీనివాసరావు, నాయుడు వెంకటేశ్వరరావు, చల్లగుళ్ల శ్రీనివాసరావు, ఉడతనేని అప్పారావు పాల్గొన్నారు.

శ్రీనివాస్ సేవలు మరువలేనివి: కందాల

శ్రీనివాస్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి

కూసుమంచి(నేలకొండపల్లి), జనవరి 11: నేలకొండపల్లి మండలం రాజారాంపేట సహకార సంఘం చైర్మన్ పగిడిపత్తి శ్రీనివాస్ సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. తొలుత చెరువు మాధారంలో శనివారం శ్రీనివాస్ కాస్య విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. పార్టీ మంచి నాయకుడిని కోల్పోయిందని, ఆయన మరణం చాలా బాధ కలిగించిందన్నారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, నాయకులు నంబూరి సత్యనారాయణ, అనగాని నర్సింహారావు, మరకంటి రేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల్లో వ్యాపార నైపుణ్యం పెరగాలి

కిరాణ, ఫ్యాన్సీ ఐటమ్స్‌ను అందజేస్తున్న టీడీ జేఏసీ చైర్మన్ చలమయ్య, సీతారాములు, సరళ

కూసుమంచి(నేలకొండపల్లి), జనవరి 11: దివ్యాంగులు మానసికంగా పరిణతి చెందాలని, ఎలాంటి న్యూనతా భావానికి లోను కాకుండా వ్యాపారాల్లో నేపుణ్యం సంపాదించాలని టీడీ జేఏసీ చైర్మన్ చలమయ్య అన్నారు. శనివారం నేలకొండపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిత్యం సమాజంలో దివ్యాంగుల పట్ల చులకన భావన కనబడుతుంది అలాంటి వాటిని పట్టించుకోకుండా స్వశక్తితో స్వయంగా ఇతరులపై ఆధార పడకుండా వ్యాపార రంగంలో రాణించాలని కోరారు. ఎస్‌బీఐ డైరెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ 10 రోజులుగా దివ్యాంగులకు వ్యాపారంలో రాణించాలని శిక్షణ ఇచ్చామని వారికి సరిసికెట్‌లు ఇచ్చామన్నారు. రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు, సీపీఎం నాయకురాలు బుగ్గవీటి సరళ, నూతక్కి గంగాధర్ రావు, ఫౌండేషన్ బాధ్యులు రంగారావు, ఎస్‌బీఐ మెనేజర్ మల్లికార్జున్‌రావు, బోడెపూడి వెంకటేశ్వరరావు ఫౌండేషన్ ప్రతినిధి పద్మ, మహిళా ప్రతినిధి ప్రభావతి పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో సంక్రాంతి సంబురాలు

విన్‌ఫీల్డ్ పాఠశాలలో..

సర్వజ్ఞ పాఠశాలలో ..

స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో..

ఖమ్మం ఎడ్యుకేషన్/ రఘునాథపాలెం, జనవరి 11 : ఖమ్మం నగరంలోని ప్రైవేట్ విద్యాసంస్థల్లో శనివారం సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారుల కేరింతల నడుమ హరిదాసుల ఆటపాటలు, బోగి మంటలతో అంబరాన్నంటేలా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. పల్లె వాతావరణాన్ని తలపించేలా రంగవల్లులు, గొబ్బెమ్మలు, గాలిపటాలు, బొమ్మలకొలువు, పిండి వంటకాలతో అలరించారు. విన్‌ఫీల్డ్ పాఠశాలలో డైరెక్టర్స్ మన్నె కిషోర్‌కుమార్, గద్దె పుల్లారావు, పోలవరపు శ్రీకాంత్ పాల్గొన్నారు. సర్వజ్ఞ పాఠశాలలో డైరెక్టర్స్ రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, ఆర్‌వీ నీలిమ పాల్గొన్నారు. స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, చింతనిప్పు సుకన్య తదితరులు పాల్గొన్నారు. నిర్మల్ హృదయ్ పాఠశాలలో కరస్పాండెంట్ వంగా సాంబశివారెడ్డి, సుధాకర్‌రెడ్డి, పద్మజ పాల్గొన్నారు. రెజొనెన్స్ శ్రీనగర్ పాఠశాలలో డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు, కె కృష్ణవేణి పాల్గొన్నారు. ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం మండలాల్లోని పలు పాఠశాలల్లో సంక్రాంతి ముగ్గులు, గొబ్బెమ్మ, గంగిరెద్దులు, పంతంగుల తయారీ విశిష్టతను చిన్నారులకు తెలియజేశారు. బ్లూమింగ్‌మైండ్స్ సెంట్రల్ స్కూల్‌లో చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ పీ అశోక్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌హృదయ్ పాఠశాలలో..

రెజొనెన్స్ శ్రీనగర్ పాఠశాలలో..

బ్లూమింగ్‌మైండ్స్‌లో..

క్రియేటివ్‌లో అవగాహన సదస్సు

సదస్సులో మాట్లాడుతున్న విద్యార్థిని

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 11 : ఖమ్మం నగరంలోని క్రియేటివ్ హైస్కూల్‌లో శనివారం రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండేలా ప్రాజెక్ట్‌లు తయారుచేయడంతోపాటు పాట రాసి కంపోజ్ చేసి విద్యార్థులతో పాడారు. రోడ్డుకి ఇరువైపులా ఉండే సైన్ బోర్డ్స్, ట్రాఫిక్ రూల్స్‌పై వివరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ బిజ్జాల కమలాకర్, డైరెక్టర్ బిజ్జాల కౌషిక్ పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల మహాసభకు మంత్రికి ఆహ్వానం

రఘునాథపాలెం, జనవరి 11: ఖమ్మంలో ఫిబ్రవరి 9వ తేదీన జరిగే గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా మహాసభకు హాజరుకావాలని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు కలిసి ఆహ్వానించారు. శనివారం ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసిన వారిలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నాగపోగు సుదర్శన్ ఉన్నారు.

సైబర్ మోసగాళ్ల వలలో మహిళ

రూ.4లక్షల 24వేలు పోగొట్టుకున్న బాధితురాలు

కేసు దర్యాప్తు చేస్తున్న టూటౌన్ పోలీసులు

మామిళ్లగూడెం, జనవరి 11: పార్సిల్ డెలివరీ పేరుతో సైబర్ మోసగాళ్లు వేసిన వలలో చిక్కిన ఓ మహిళ నాలుగు లక్షలకుపైగా డబ్బులు పోగొట్టుకున్న ఘటన ఖమ్మం నగరంలో శనివారం వెలుగులోకి వచ్చింది. ఖమ్మం రెండో పట్టణ సీఐ బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని ఓ మహిళ సెల్‌ఫోన్‌కు మీ పేరున పార్సిల్ ఒకటి వచ్చిందని డెలివరీ ఏజెంట్ పేరుతో మెసేజ్ వచ్చింది. మెసేజ్‌కు స్పందించిన సదురు బాధితురాలు తిరిగి వారికి మెసేజ్ చేసింది. వెంటనే వారు వీడియో కాల్ చేసి క్యాష్ గిఫ్ట్ చూపించి మీకు లాటరీ వచ్చిందని, రూ.67 లక్షల వరకు వస్తాయని మీరు రూ.20 వేలు కడితే ఆ లాటరీ అమౌంట్ మీకు పంపిస్తామని చెప్పారు. ఇలా బాధితురాలు నుంచి విడతల వారీగా రూ.4 లక్షల 24వేల వరకు మోసం చేసి లాగేసుకున్నారు. ఎంతకీ తనకు నగదు రాకపోవడంతో మోసపోయానని గమనించిన బాధితురాలు రెండో పట్టణ పోలీసులను సంప్రదించారు. దీంతో ఫిర్యాదును స్వీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాల వార్షికోత్సవం

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రావులపాటి సీతారాం

వైరాటౌన్, జనవరి 11: స్థానిక న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో 9వ వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహించారు. తొలుత కాళోజీ అవార్డు గ్రహీత, సాహితివేత్త, కవి, విమర్శకులు, రావులపాటి సీతారాం, వైరా ఏసీపీ రెహమాన్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణానికి దూరంగా కాలుష్య రహితంగా ఆహ్లాదకరమైన, విశాలమైన ప్రాంగణ వాతావరణంలో రూపుదిద్దుకుంటుందన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్‌లు కాపా మురళీకృష్ణ, కుర్రా సుమన్, లగడపాటి ప్రభాకర్, ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ, ఏవో నర్సింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ఆటో డ్రైవర్ల ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్సై నాగరాజు

కూసుమంచి, జనవరి 11: ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే అది అందరి జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఎస్సై నాగరాజు అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శనివారం కూసుమంచిలో ఆటో డ్రైవర్లతో ర్యాలీ ని ర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకోవాలని కోరారు. అతివేగం ప్రమాద కరంతోపాటు తోటి వారికి కూడా ప్రాణాంతకమని గుర్తించాలన్నారు. ఆటో డ్రైవర్‌లు లైసెన్స్‌లు కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రెటోలింగ్ అధికారి సుతీశ్, చందు, గోపీ, సురేశ్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చటంలో తాత్సారం తగదు

సమావేశంలో మాట్లాడుతున్న యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ

బోనకల్లు, జనవరి 11: కేజీబీవీ సమగ్ర శిక్ష ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో తాత్సారం తగదని, హామీలను వెంటనే నెరవేర్చాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కేజీబీవీ ఉపాధ్యాయులతో మధ్యాహ్న భోజన సమయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సమ్మె సందర్భంలో కేజీబీవీ సమగ్ర శిక్ష ఉద్యోగులకు మంత్రులు ఇచ్చిన ఆర్థికేతర హామీలను నెరవేరుస్తూ జీవోలు జారీ చేయాలని, ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, పేస్కేల్ వర్తింప చేయాలని, నైట్‌డ్యూటీలను తగ్గించాలన్నారు. సమావేశంలో కేజీబీవీ ఎస్‌ఓ సక్కుబాయి, యూటీఎఫ్ బోనకల్లు మండల కార్యదర్శి పీ.రాణి, లావణ్య, మరియమ్మ, చంద్రకళ, మేరి తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించిన ఐడీసీ చైర్మన్

వేంసూరు, జనవరి11: మండలంలో వ్యవసాయానికి ప్రధాన నీటి వనరులైన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలను తెలంగాణ నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు శనివారం పర్యవేక్షించారు. ఎర్రసానివారిబంజర, గూడూరు లిఫ్ట్‌ల కింద కాలువలు పూర్తిగా దెబ్బతినడం వల్ల లిఫ్ట్‌లు వాడుకలోకి వచ్చిన నీటి పారుదల ఉండదని గుర్తించి రైతుల సహకారంతో శ్రీనివాస్‌చౌదరి, తుమ్మల సీతారామ్‌చౌదరి, మేడా వెంకటేశ్వరరావు సొంత ఖర్చుతో కాలువలు పూడికలు తీయించారు. మువ్వా మాట్లాడుతూ లిఫ్ట్‌లకు సంబంధించి టెండర్లు ప్రక్రియ పూర్తయిందని, వారంరోజుల లోపు రెండు మోటార్లు మొదలయ్యేలా పనులు జరుగుతున్నాయన్నారు. వేంసూరు మండలంలో పూర్తిస్థాయిలో లిఫ్ట్‌లను వాడుకలోకి తీసుకొచ్చి నీళ్లు అందిస్తామన్నారు.

సింగరేణి క్యాలెండర్ ఆవిష్కరణ

సత్తుపల్లిటౌన్, జనవరి 11: మండలంలోని కిష్టారం ఓసీలో సింగరేణి క్యాలెండర్‌ను ఓసీ మేనేజర్ రామకృష్ణ శనివారం ఆవిష్కరించారు. ఈ సంవత్సరం ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. ఉద్యోగులు సంస్థ అభివృద్ధికి తమవంతు కృషి అందిస్తూ రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఇంజినీర్ మాధవరావు, ఏఐటీయూసీ యూనియన్ కిశోర్, ఐఎన్‌టీయూసీ నాయకులు ఆఫ్రోజ్, సంక్షేమాధికారి విజయసుందీప్, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఓబన్న జయంతి వేడుకలు

సత్తుపల్లి, జనవరి 11: స్వాతంత్ర్య సమరయోధుడు, సాయుధ పోరాటయోధుడు ఒడ్డే ఓబన్న జయంతిని పురస్కరించుకొని శనివారం మున్సిపాలిటీ కార్యాలయం ఎదురుగా ఉన్న ఓబన్న విగ్రహానికి మాజీఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీష్ వారితో పోరాడి అతి పిన్న వయస్సులోనే వీరమరణం పొందిన ఓబన్న అడుగుజాడల్లో మనమందరం నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, మాజీ ఎంపీపీ దొడ్డా హైమావతి, చిత్తలూరి ప్రసాద్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అప్పారావుకు నివాళి అర్పించిన నాయకులు

మధిర, జనవరి 11: పట్టణంలోని సుశీల విద్యాసంస్థల అధినేత కరివేద వెంకటేశ్వరరావు తండ్రి కరివేద అప్పారావు ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌రావు, మాజీఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మాజీరాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమలరాజు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్రకు సన్మానం

తాతా మధు, సండ్రకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లత, నాయకులు

మధిర, జనవరి 11: ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, బీఆర్ఎస్ నాయకుడు మొండితోక జయాకర్ మధిరలోని వారి స్వగృహాన్ని ఆహ్వానించి పుష్పగుచ్ఛాలు ఇచ్చి శాలువాలు కప్పి సన్మానించి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ పాలన, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమం గురించి వారు కొద్ది సేపు చర్చించారు. కార్యక్రమంలో ఆత్మకమిటీ మాజీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, తాళ్లూరి జీవన్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, కనుమూరి వెంకటేశ్వరరావు, సహకార సంఘం అధ్యక్షుడు బిక్కి కృష్ణప్రసాద్, నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరరావు, భోగ్యం ఇందిర, తొగరు ఓంకార్, ఇటికాల శ్రీనివాసరావు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు కొటారి రాఘవరావు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్సీ తాతా మధు

ఖమ్మం, జనవరి 11: ఖమ్మం నగరంలోని 51వ డివిజన్‌లో కార్పొరేటర్ శీలంశెట్టి రమవీరభద్రం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ బహుమతులు అందజేశారు. సుమారు 475 మంది మహిళలు పోటీల్లో పాల్గొన్నారు. మొదటి బహుమతి వాషింగ్ మిషన్‌ను బాసాని ఈశ్వర లక్ష్మి, రెండో బహుమతి దొడ్డ కవితరెడ్డి పట్టీలు, మూడో బహుమతి చదలవాడ శోభారాణి టేబుల్ గ్రైండర్‌ను గెలుచుకున్నారు. కార్యక్రమంలో తోట రామారావు, ఆర్‌పీలు రజిత, పద్మ, వసంత, జల శ్రీను పాల్గొన్నారు.

శ్రీచైతన్య ఇంజినీరింగ్‌లో నోవాటో వేడుకలు

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న చైర్మన్ శ్రీధర్, కళాశాల బాధ్యులు

ఖమ్మం రూరల్, జనవరి 11: మండలంలోని పొన్నెకల్‌లో గల శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నోవాటో వేడుకలు జరిగాయి. తొలుత ఎస్పీ టెట్ చైర్మన్, కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ డిప్లొమా విద్యార్థుల అభ్యున్నతికి కళాశాల కృషి చేస్తుందన్నారు. పాలిటెక్నిల్ డిప్లొమా విద్యార్థులు ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించుకోవడం ఆనందరంగా ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సాయిగీతిక, శ్రీవిద్య, ప్రిన్సిపల్ మురళీకృష్ణ, సుదర్శన్, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై

కారేపల్లి, జనవరి 11: కారేపల్లి పోలీసుల ఆధ్వర్యంలో ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. శనివారం రోడ్డు ప్రమాదాల నివారణ కోసం గ్రామకూడళ్లలో సూచికలను ఏర్పాటు చేశారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఎస్సై ఎన్.రాజారాం ఆధ్వర్యంలో పోలీసులు ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు చేయాల్సిన ప్రథమ చికిత్సపై డెమో ప్రదర్శించారు. మండలంలోని రోడ్ల మూలమలుపులు, డివైడర్ల వద్ద రేడియం స్టిక్కర్లను అంటిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటివి ప్రమాదాలకు మూలమన్నారు. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

సంక్రాంతి పిండి వంటలు షురూ

పిండివంటలు చేస్తున్న మహిళలు

పెనుబల్లి, జనవరి11: కొత్త సంవత్సరం తొలి పెద్ద పండుగ సంక్రాంతి. పట్టణాల నుంచి పల్లెలకు స్వగృహాలకు తరలివచ్చే పండుగ. మూడు రోజుల పాటు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఉల్లాసంగా.. ఉత్సాహంగా గడిపే పండుగ సంక్రాంతి. వీరికోసం నోరూరించే పిండి వంటకాలు ప్రత్యేకత. ఏదేమైనా సంక్రాంతి పండుగ గ్రామీణ ప్రాంతాల్లో రంగురంగుల ముగ్గులు, వల్లికతో పాటు పిండి వంటలకు ప్రత్యేకత నెలకొంది. పిండి వంటలు మొదలు పెట్టడం నుంచే గ్రామీణ ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకుంటుంది.

మరియమ్మకు పలువురి నివాళి

కొణిజర్ల, జనవరి 11: కొణిజర్ల గ్రామానికి చెందిన జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు కొనకంచి శాంతకుమారి మాతృమూర్తి మరియమ్మ శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు, వడ్డే నారాయణరావులు మరియమ్మ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాప, సానుభూతిని వ్యక్తం చేశారు.

స్వామి వివేకానంద జయంతి వేడుకలు

వైరాటౌన్, జనవరి 11: స్థానిక ఠాగూర్ విద్యాసంస్థలైన క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని నిర్వహించారు. తొలుత వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంయోగిత, ఎన్ఎస్ఎస్ పీవో లింగారావు, ప్రిన్సిపాల్ కృష్ణారావు, అధ్యాపకులు వేణు, మజీద్, చైతన్య లత, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని 1). **ఆరెంపుల లక్ష్మీ** W/o. (లేటు) ఉప్పలయ్య, **వయస్సు:**41సం॥లు, **వృత్తి :**గృహిణి, 2). **ఆరెంపుల ప్రవీన్‌కుమార్** S/o. (లేటు) ఉప్పలయ్య **వయస్సు** : 27సం॥లు, **వృత్తి :**ప్రైవేటు ఉద్యోగి, ఇరువురి నివాసం:ఇ.నెం.2-70, కప్పలబండం గ్రామం,కల్లూరు మండలం,ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనాసం ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు. **షెడ్యూలు ఆస్తి :** ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు, జిల్లా పరిషత్ ఖమ్మం, కల్లూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు పరిధిలో ని కల్లూరు మండల, కప్పలబండం గ్రామపంచాయితీ, కల్లూరు గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా కప్పలబండం గ్రామంలో గల విస్తీర్ణము : 399-55 చ॥గ॥ సమానమగు 334-02 చ॥మీ॥ఆ నివేశన స్థలము మరియు సదరు స్థలములో 3-75 (Asst.No.275), ఇంటినెంబరు గల రేకుల ఇల్లు వైశాల్యం : 240-00చ॥అ॥, **డాక్యుమెంట్ నం:1705/2024** మరియు ఇందు గల విద్యుత్ ఫిట్టింగ్స్, సమస్త ఫిక్చర్స్ యుక్తముగా గల స్థిరాస్తినకు హద్దులు :**తూర్పు:** నా స్వంత స్థలము, **పడమర :** మోదుగు వెంకులు గారి స్థలము,**ఉత్తరము :** గ్రామపంచాయితీ రోడ్డు, **దక్షిణము :** కంటిపూడి ఇప్రాయేలు గారి స్థలము.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పూర్ణకంటి నరసింహారావు** S/o. వెంకశ్వర్లు,**వయస్సు:**41సం॥లు,**వృత్తి:**వ్యవసాయం, నివాసం:ఇ.నెం.3-61,అన్నారుగూడెం గ్రామము, తల్లాడ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనాసం ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు. **షెడ్యూలు ఆస్తి :** ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు, జిల్లా పరిషత్ ఖమ్మం, కల్లూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు పరిధిలోని ఖమ్మం జిల్లా, తల్లాడ మండలం, అన్నారుగూడెం గ్రామపంచాయితీ, అన్నారుగూడెం గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా సర్వే నెం.456/ఇ/2/1/1/1/2, (నాలా ప్రకారం సర్వే నెం. 456/ఇ/2/1/1/1) మింజమలే విస్తీర్ణము: 374-00 చ॥గ॥లకు సమానమగు 312.70 చ॥మీ॥, **డాక్యుమెంట్ నం:1782/2024,**ఖాళీ నివేసన స్థలమునకు హద్దులు :**తూర్పు:** నా స్వంత స్థలము, **పడమర:**15 అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరము :** గోగుల రాఘవరావు గారి స్థలము, **దక్షిణము :** నా స్వంత స్థలము.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **షేక్ పాషా** S/o.బాజీ,**వయస్సు:**